

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 15 జులై 2025 పేజీలు 8


# నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అడుగులేయండి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి
- పథకాలను సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపించండి
- బ్యాంకు రుణాల మంజూరుతో పేదవాని ఇళ్లను నిలబెట్టండి
- స్వయం ఉపాధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- పీ4 విధానంతో అణగారిన వర్గాల జీవితాల్లో కొత్త వెలుగులు
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 14, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ అధికరణ 338 ప్రకారం ఏర్పడిన జాతీయ ఎస్సీ కమిషన్.. షెడ్యూల్డు కులాల సాంఘిక, ఆర్థిక అభివృద్ధిలో విశేష కృషిచేస్తోందని.. అధికారులు కూడా క్రమశిక్షణ, నిబద్ధతతో నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అడుగులేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, డైరెక్టర్ డా. జి.సునీల్ కుమార్‌బాబు.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ జనాభా (2011 సెన్సస్ ప్రకారం

2లో

రాష్ట్రంలో వైసీపీ రప్పా రప్పా అంటూ

## కొత్త ట్రెండ్ నడిపిస్తోంది




- వైసీపీ నేతల అవినీతి, దుర్మార్గాలు వీడియోలతో సహా బయటకు పొక్కడంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారు
- అత్యంత ప్రశాంత వాతావరణ కలిగిన నియోజకవర్గం పామర్రు
- ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

**పామర్రు జులై 14 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ రప్పా రప్పా అంటూ కొత్త ట్రెండ్ నడిపిస్తోందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. వైసీపీ నేతల అవినీతి, దుర్మార్గాలు వీడియోలతో సహా బయటకు పొక్కడంతో డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారని, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు సొంత పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి, బలి తీసుకునే కార్యక్రమానికి వైసీపీ నేతలు తెరలేపుతున్నారని ఆయన విమర్శించారు. పామర్రు నియోజకవర్గం అత్యంత ప్రశాంతమైన నియోజకవర్గమని, టీడీపీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, అన్న ఎన్టీఆర్ నడయాడిన ప్రాంతం పామర్రు నియోజకవర్గమని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో 80శాతం రైతాంగమేనని, అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉండే వాతావరణమని, ఇక్కడ ప్రశాంతతను దెబ్బతీయాలని పేర్ని నాని అనే మిగతా 2లో...




## ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**ఉయ్యూరు శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల క్రీడల సన్నద్ధ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. సోమవారం సాయంత్రం ఆయన ఉయ్యూరు మండలంలోని శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన క్రీడల సన్నద్ధ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యాసంస్థలో క్రీడల నిర్వహణ సౌలభ్యం నిమిత్తం నీలం, ఎరుపు, ఆకుపచ్చ, పసుపు రంగు విభాగాల వారీగా విద్యార్థులను విభజించి వారి బృందానికి నాయకులుగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందించి అభినందించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ క్రీడా జ్యోతి వెలిగించి విద్యార్థుల చేతికి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాని సాధనకు కృషి చేయాలన్నారు. జీవితంలో ఏమి కాదలుచుకున్నామో దాని పట్ల స్పష్టత కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, గురువుల దిశా నిర్దేశాలను ఆలకించాలని సూచించారు. జీవితంలో కొన్నిసార్లు అనుకున్న దానికి విరుద్ధంగా జరిగే పరిస్థితులు ఉంటాయని, కానీ నిరాశ చెందకుండా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా, పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగే లక్ష్యంగా ఉండాలని, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎంత ఎదిగినా, ఏమి సాధించినా విలువలు లేని ఎదుగుదల తాత్కాలికమేనని, విలువలు కలిగి జీవించడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, హ్యారీపోటర్ సిరీస్ రచయిత్రి జెకె రౌలింగ్, శ్వేత విప్లవ పితామహుడు అమూల్ కంపెనీ వ్యవస్థాపకుడు వర్గీస్ కురియన్, పౌర హక్కుల ఉద్యమకారుడు మార్టిన్ లూథర్ కింగ్ వంటి ప్రముఖులు తమ జీవితంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ఎలా ఉన్నత స్థాయికి చేరుకున్నారో

మిగతా 2లో

# నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అడుగులేయండి

(మొదటిపేజీ తరువాయి)

18.32 శాతం), ఎస్సీ వర్గాల్లో అక్షరాస్యత, వివిధ పథకాల అమలు, ఆరోగ్యం, పోషణ, భూ పంపిణీ, నవోదయం తదితర అంశాలను కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎక్కడా ఎప్పుడూలేని విధంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని అమలుచేస్తోందని.. జిల్లాలో మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం చొరవ చూపుతున్నట్లు వివరించారు. తల్లికి వందనం పథకం అమలుతో పాటు మెగా పీటీఎం ఫలితాలను వివరించారు. కమిషన్ సభ్యుల విలువైన సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ సంక్షేమంలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు సమష్టిగా కృషిచేయనున్నట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమం, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, పాఠశాల విద్య, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా, గృహ నిర్మాణం తదితర శాఖలు తమ పరిధిలో ఎస్సీల సమగ్రాభివృద్ధికి అమలుచేస్తున్న కార్యక్రమాల ప్రగతిని అధికారులు వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు, వాటిలో పురోగతిని, గ్రామాల్లో సైతం సీసీ కెమెరాల ద్వారా నిఘా వంటి విషయాలను సీపీ ఎస్వీ రాజశేఖరబాబు వివరించారు.

**ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి:**

ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచం దర్ మాట్లాడుతూ అట్రాసిటీకి సంబంధించి ఎస్సీల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టుకు చర్యలు తీసుకో వాలని అన్నారు. మూడు నెలలకోసారి తప్పనిసరిగా డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. చట్ట ప్రకారం పరిహారం, ఉపాధి కల్పన తదితరాలపై చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు నిలబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక మద్దతుకు అదనంగా బ్యాంకులు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలన్నారు.

పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా, పీఎం ముద్రా యోజన తదితర పథకాలకు బ్యాంకు రుణాల మంజూరుకు బ్యాంకర్లు చొరవచూపాలని, క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ) కవరేజీ ద్వారా పూచీకత్తులు లేని రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. బ్యాక్లాగ్ ఖాళీల భర్తీ, ఉద్యోగుల పదోన్నతుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ




జాప్యం ఉండరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులకు అవకాశం ఉందని రాంచందర్ పేర్కొన్నారు. ఎస్సీ రైతులను ఉద్యాన పంటల సాగు దిశగా ప్రోత్సహించడం ద్వారా మెరుగైన ఆదాయాలు పొందేలా చూడొచ్చన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా షెడ్యూల్డు కులాల సంక్షేమాధికారి జి.మహేశ్వరరావు, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



వారి జీవిత విశేషాలను సోదాహరణంగా వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థిని తన కుమార్తె అయిన ప్రభాత వీణ సహకారంతో అంధుడైన ప్రభాకర్ రచించిన అడ్వాన్సింగ్ ఇండియా వర్సెస్ ప్రభాకర్స్ విజన్ అనే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ సూర్యశేఖర్, మాదల సుష్మ, ప్రిన్సిపల్ పద్మజావాణి, వైస్ ప్రిన్సిపల్ రుద్ర కుమారి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం - తాడికొండ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండల పరిధిలో శ్రీకాకుళం గ్రామంలో బదిలీల లో భాగంగా వివిధ శాఖలకు చెందిన అధికారుల నూతనగా బాధ్యతలు స్వీకరించడాన్ని పురస్కరించుకుని ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కొండవీటి నాని, మాదాసు వినయ్, కొండవీటి కోటి తదితరులు కలిసి వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, నూతన అధికారులకు సాదర స్వాగతం పలికారు. తాడికొండ చిన్నా మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం యొక్క విశ్వసనీయత ప్రజల్లో పెరగాలంటే, స్థానికస్థాయిలో పనిచేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం. గ్రామీణ అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతతో పని చేయాల్సిన అవసరం లేదు. ప్రజల అవసరాలు, అభిప్రాయాలు గుర్తించి, అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. బదిలీపై శ్రీకాకుళం నుంచి పాపవినాశనం వెళ్ళిన పలువురు అధికారులను పాపవినాశనం సచివాలయంలో సర్పంచ్ కుంపటి అనిత, టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు సమక్షంలో తాడికొండ చిన్నా, కూటమి నేతలు సన్మానించి, వారి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. పలువురు గ్రామ ప్రముఖులు, గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసీపీ రప్పా రప్పా అంటూ కొత్త ట్రెండ్ నడిపిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

దుర్మార్గుడు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. దొంగ ఇళ్ల పట్టాలు ఇచ్చి పేర్ని నాని పేదలను మోసం చేశాడని, పేదల బియ్యాన్ని దోచుకుతిన్నాడని అటువంటి వ్యక్తి ఇటీవల ఉచ్ఛనీచాలు మరచి సభ్య సమాజం తలదించుకునేలా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా చేసిన వ్యాఖ్యలు చేయడం దేశమంతా చూసిందన్నారు. విషం చిమ్మే విపక్షనేత జగన్మోహన్ రెడ్డి, పేర్నినాని తమ పార్టీ నేతలు, కార్యకర్తలను చంబల్ వ్యాలీ బందిపోటు దొంగల్లా తయారు చేస్తున్నారని, వైసీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన పేర్నినాని ఒక రౌడీగ్యాంగ్ నాయకుడిలా ప్రతిపక్షపార్టీ వాళ్లను రాత్రిపూట నరికేద్దాం.. ఉదయం వెళ్లి పరామర్శిద్దాం అని చెబుతున్నాడన్నారు. రామాంతపురం రౌడీలు, కంజర్ బట్స్ కిరాతకులు, బెజవాడ బ్లేడ్ బ్యాచ్ కి, వైసీపీ నేతలకు తేడా లేదని విమర్శించారు. ఈ నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు వైసీపీ నేతలు ఎప్పుడు ఏం చేస్తారోనని భయభ్రాంతులతో వణికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేర్నినాని ఫోన్ సంభాషణలు, వారి కుట్ర వీడియోలు బట్టబయలైనా తాడేపల్లి ప్యాలెస్ పెద్ద జగన్మోహన్ రెడ్డి ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో హింసను ప్రోత్సహించాలనే ఆదేశాలు తాడేపల్లి ప్యాలెస్ నుండే వస్తున్నాయా? అనే అనుమానం కలుగుతోందన్నారు. తమ నాయకుడు చంద్రబాబు మొదటిబాల్ సిక్స్ కొట్టేసరికి వైసీపీ నేతలకు కళ్లు బైర్లుకమ్మాయని ఎద్దేవా చేశారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంలో అందే సంక్షేమం, అభివృద్ధిని దూరం చేయాలనే ఉద్దేశంతోనే హింసాత్మక ఘటనలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు రాచపీనుగులా వ్యవహరిస్తున్నారని....వాళ్లతో పాటు తమ కార్యకర్తలను కూడా బలితీసుకుంటున్నారన్నారు. పామర్రు నియోజకవర్గ ప్రజలు ప్రశాంతమైన వాతావరణాన్ని కోరుకుంటుంటే....వైసీపీ నేతలు ప్రశాంతతను దెబ్బతీయాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గత సంవత్సరకాలంలో ఈ నియోజకవర్గంలో అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామని, ప్రజలు కూడా ఇదే కోరుకుంటున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి, పేర్ని నాని రాష్ట్రాన్ని రావణకాష్టం చేయాలని ఎందుకు కోరుకుంటున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహ శక్తులు వంటి పేర్ని నానిని, ఆ గ్యాంగుని చట్టబద్ధంగా కఠినంగా శిక్షించాలని కోరుతున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో విపక్ష నేతలు ఇదే ధోరణిని అవలంభిస్తే ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తాము మాట్లాడిన తప్పుడు వ్యాఖ్యలకు పశ్చాత్తాపం లేకపోగా సమర్థించుకుంటున్నారని, ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తూ, పెట్టుబడులు కూడా తెస్తున్నారన్నారు. వైసీపీ నేతలు చేసే ప్రతి తప్పుకి శిక్ష అనుభవించక తప్పదని, చట్టం కనుసన్నల్లో నుండి ఎవరూ తప్పించుకోలేరని తెలిపారు. వల్లభనేని వంశీ, కొడాలి నాని, ఇతర వైసీపీ నేతల దుర్మార్గాలపై చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. రప్పా రప్పా అని హడావుడి చేసేవారికి సమాజం, చట్టమే తగిన బుద్ధి చెబుతుందన్నారు. కూటమి ప్రభుత్వం గాంధేయవాదంతో ముందుకు పోతోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంతో ముందుకు వెళుతోందన్నారు. తన జీవితంలో ఎన్నడూ చూడని దుర్మార్గపు రాజకీయాలను వైసీపీ నేతల ద్వారా చూస్తున్నానని పేర్కొన్నారు. మంచి చేద్దామని ఒక అడుగు మేము ముందుకు వేస్తుంటే, వైసీపీ నేతలు 5 అడుగులు చెడు చేస్తూ ఆటంకాలు కల్పిస్తున్నారని, చంద్రబాబు మంచి తనాన్ని అలుసుగా తీసుకునే వారు ఎవరైనా తగిన కాలంలో దెబ్బ రుచిచూడక తప్పదని హెచ్చరించారు. వైసీపీ నేతల దుర్మార్గాలు, దుష్టసాంప్రదాయాలను చూసి ప్రజలే వారికి తగిన శిక్ష వేశారని, ఇదే పరంపర కొనసాగితే రానున్న కాలంలో ఊహించని విధంగా భూస్థాపితం కావడం ఖాయం అని కుమార్ రాజా జోస్యం చెప్పారు.



## తమ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**పామర్రు జులై 14 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని కనుమూరు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సిసి రోడ్లను ఆయన సోమవారం ప్రారంభించారు. సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు కనుమూరు గ్రామం విచ్చేసి ఆయన నిర్మాణం పూర్తయిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ, మరోవైపు అభివృద్ధి పనులపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈప్పటికే గ్రామాల్లో పలు సిసి రోడ్ల నిర్మాణం పూర్తయిందని, రానున్న కాలంలో మరిన్ని సిసి రోడ్లను నిర్మించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. గత ఏడాది పాలనలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ఇంటింటికి తిరిగి వివరించడంతోపాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, దగ్గుపాటి ఫణీంద్ర, చాట్ల రమేష్, రామాంజనేయులు, పిఎసిఎస్ అధ్యక్షులు సప్పా వెంకట బసవరావులతో పాటు పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీడపీడల యాజమాన్య పద్ధతులపై శిక్షణ




**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో విస్తరణ అధికారులకు వరి పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిర్వహించారు. సమన్వయ కర్త డా. సుధారాణి మాట్లాడుతూ పంటల సాగులో, మోతాదు కు మించి రసాయనాలు వాడుతున్నారు, దానితో అధికంగా ఖర్చు పెరిగి నికర ఆదాయం తగ్గుతుందనన్నారు. రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలన్నారు. వరిలో చేపట్టాల్సిన ఎరువులు, కలుపు యాజమాన్యం పై సస్యపోషణ శాస్త్రవేత్త డా. వెంకటలక్ష్మి వివరించారు. వరిలో ఆశించే చీడ పీడల యాజమాన్య పద్ధతులను, ఎలుకల యాజమాన్యం లో చేపట్టాల్సిన మెళకువలను సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి తెలియచేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయి బాబు స్థూల దేశీయ ఉత్పత్తి పెరగడానికి రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని వివరించారు. విస్తరణ శాస్త్రవేత్త నవీన్, డివిజన్ సహా వ్యవసాయ సంచాలకులు జయప్రద, శ్యామల, చల్లపల్లి, అవనిగడ్డ, నాగాయలంక, మోపిదేవి మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పిల్లలలో పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధి



**విజయవాడ మేజర్ న్యూస్ :** పిల్లల్లో వేగంగా పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధి పెరుగుతుందని, తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఎల్ వీపీఈఐ వైద్యులు కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ & మయోపియా స్పెషలిస్ట్ సౌభిక్ చెల్ సూచించారు. ఈ మేరకు నగరంలోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థడాక్టర్ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో సోమవారం మయోపియా కంటి వ్యాధిపట్ల తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలలోని ప్రస్తుత మయోపియా పెరగడం గమనిస్తే ఇది 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం మందికి అంటే ప్రతి ఇద్దరిలో ఒకరు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది అన్నారు. భారతదేశంలో ముఖ్యంగా పిల్లలలో మయోపియా వేగంగా పెరగడం పైన వారు ఆందోళన వ్యక్తం చేసారు."సాధారణంగా 6 కంటే ఎక్కువ డయోప్టర్లు ఉన్న పిల్లల జీవితంలో తరువాతి కాలంలో అంధత్వ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది." అని ఆయన తెలిపారు. పిల్లల కళ్ళల్లో వృద్ధి చెందే మయోపియా వ్యాధి పట్ల పిల్లల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గమనించాలన్నారు. మయో పియా వ్యాధి సోకినా వారు దగ్గర వస్తువులను స్పష్టంగా చూడగలుగుతారు కానీ దూరపు వస్తువులు వారికి అస్పష్టంగా కనిపిస్తాయి. ఈ విషయం తరగతి గదులలో ఉపాధ్యాయులు గమనించవచ్చును. కొందరు పిల్లలు బోర్డు మీద కనిపించే వాటిని చూసి రాసుకోలేక ప్రక్కవారి నోట్స్ చూసి రాస్తుం టారు. కళ్ళు తిరగడం, తరచుగా కళ్ళు రుద్దడం, స్క్రీన్లు లేదా పుస్తకాలు మొహం దగ్గరగా పెట్టుకోవటం, తరగతిలో బోర్డును చూడటంలో ఇబ్బంది పడటం వంటివి మయో పియా వ్యాధికి హెచ్చరిక సంకేతాలని ఆయన చెప్పారు. దీనిని గుర్తించటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అన్నారు.ఈ వ్యాధికి జన్యుపరమైన, జీవనశైలి రెండూ కారణమని చెప్పారు. పిల్లలు చదవడం లేదా స్మార్ట్ ఫోన్లు చూస్తూ గంటల తరబడి గడపకుండా కొంచం సేపు అయిన బహిరంగ ప్రదేశాలలో ఆడుకునే విధంగా చూడాలి. తగినంత సమయం బయట గడపక పోవటం కూడ మయోపియా పెరుగుదలకు కారణంగా చెప్పారు. ఆరోగ్యకరమైన అలవాట్లను పిల్లలలో ప్రోత్సహించాలని, ముఖ్యంగా సహజమైన సూర్యకాంతిలో గడపటం, బహిరంగ ఆటలు, నడక, సైకిల్ తొక్కటం వంటివి ప్రోత్సహిస్తే ధృడమైన శరీరంతో పాటు ఆరోగ్యకరమైన దృష్టిని అందిస్తాయన్నారు.ముందస్తు మయోపియా గుర్తింపు కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడానికి ఎల్ వీ పీఈఐ హైదరాబాద్, భువనేశ్వర్, విశాఖపట్నం, విజయవాడలోని తృతీయ కేంద్రాలలో ఇన్ఫర్ మయోపియా కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.




## విద్యార్థులకు నగదు బహుమతులు, పుస్తకాల పంపిణీ

**పెదపారుపూడి జులై 14 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో ఆయా తరగతులలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. గ్రామానికి చెందిన అట్లూరి అచ్యుత రామారావు - సరోజినీ దంపతుల జ్ఞాపకార్థం వారి మనుమరాళ్ళు, ప్రవాస భారతీయులు(యుఎస్ఎ) అట్లూరి ఐశ్వర్య, అట్లూరి అనన్య తమ దాతృత్వంతో ఈ బహుమతులను సోమవారం విద్యార్థులకు అందజేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు కూడా పంపిణీ చేశారు మ. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇ. మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలకు ప్రధానోపాధ్యాయుడు మధుమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## నితీష్ అదృశ్యం కేసులో కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు జులై 14 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలో నిమ్మకూరు గ్రామ సర్పంచ్ పడమటి శ్రీనివాసరావు కుమారుడు పడమట నితీష్ (10) ఈనెల 12వ తేదీ సాయంత్రం ఆడుకుంటూ అదృశ్యమైన సంఘటనకు సంబంధించి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అధికారులతో ఫోన్లో మాట్లాడి అదృశ్యం కేసును త్వరగా చేధించాలని కోరారు. కేసు వివరాలు, పురోగతిని జిల్లా ఎస్పీ, ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలుడు క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. గత రెండు రోజులుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో తీసుకుంటున్న సహాయక చర్యలు, కేసు పైన పురోగతి సాధించాలని కోరానని తెలియచేసారు. నితీష్ అదృశ్యం కేసు తన మనసు కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు వల్లూరుపల్లి గణేష్, టీడీపీ మండల అధ్యక్షులు వీరపనేని శివరాం, రొయ్యూరు ప్రాథమిక సహకార సంఘము చైర్మన్ లుక్కా రేణుకారావు, బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరావు, పాముల శ్రీనివాసరావు, లుక్కా వెంకట రమణ, సూరి పవన్ కుమార్, ఏపీ ఫార్మా అధ్యక్షులు లుక్కా నరేష్, నిమ్మగడ్డ రాకేష్, మోర్ల కొండలరావు, మోర్ల కోటేశ్వరావు, వల్లూరు రాంబాబు, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల మార్పుపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



**పెదపారుపూడి జులై 14 మేజర్ న్యూస్ :** మండల పరిధిలో శిథిలావస్థ భవనాలలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాల మార్పును గూర్చి చర్చించుటకై తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వారి ప్రతినిధులతో తహసిల్దార్ శ్రీనివాస నాయక్ సమావేశం నిర్వహించారు. యలమర్రు గ్రామంలో పోలింగ్ కేంద్రం నెంబర్లు 100, 101 నిర్వహిస్తున్న భవనం శిథిలం కావడంతో అదే గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంలోనికి వీటిని మార్చడం గురించి చర్చించారు. అలాగే సోమవరప్పాడు గ్రామంలో గల పోలింగ్ కేంద్రం నెంబర్ 116 నిర్వహిస్తున్న భవనం కూడా శిథిలం కావడంతో, అదే పాఠశాలలో ఉత్తరం వైపు గదిలోనికి మార్చేందుకు చర్చించారు. దీనికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు అంగీకారం తెలిపారు. దీంతో పోలింగ్ కేంద్రాల మార్పునకు ఎట్టి అభ్యంతరాలు లేవని, త్వరలో వీటిని అధికారికంగా ఆయా భవనాల్లో ఏర్పాటు చేస్తామని తహసిల్దార్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## పరశురామయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు జులై 14 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో సోమవారం జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గొరిపర్తి పరశురామయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరశురామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరో వార్డ్‌లో సుపరిపాలన తొలి అడుగు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో విస్తృతంగా సాగుతుంది. సోమవారం స్థానిక 6 వ వార్డు నాయి బ్రాహ్మ ణ బజార్‌లో సుపరిపాలన తొలి అడుగుల భాగంగా చిట్టిబాబు నేతృత్వంలో తెలుగు దేశం కార్యకర్తలు ఇంటింటికి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, కరపత్రాలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో బీసీ చైర్మన్ బచ్చు రఘునాథ్, చందన నరసింహారావు, యలవర్తి చిన్న, మూడవ వార్డు సభ్యులు అడప వెంకటేశ్వరరావు, అన్నపరెడ్డి లక్ష్మి నారాయణ, రామదాసు, పులిగోరు రాజేంద్ర, దేగల రాఘవ అవనిగడ్డ రవి, అవనిగడ్డ వెంకటేశ్వరావు, అవనిగడ్డ ప్రసాద్, నారెపాలెం పూర్ణచంద్రరావు, అవనిగడ్డ బ్రహ్మయ్య, మోపిదేవి కోటేశ్వరావు, అవనిగడ్డ బాబురావు, అవనిగడ్డ వెంకటేశ్వరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అధునాతనమైన గెలాక్సీ జెడ్ సిరీస్ కోసం ముందస్తు ఆర్డర్లను ప్రారంభించిన శాంసంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తమ అధునాతనమైన గెలాక్సీ జెడ్ సిరీస్, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7 కోసం ముందస్తు ఆర్డర్లను తీసుకోవడం ప్రారంభించినట్లు వెల్లడించింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 ఇప్పటివరకు గెలాక్సీ జెడ్ ఫోల్డ్ సిరీస్లో ఉన్న అతి సన్నని, తేలికైన అత్యుత్తమమైన గెలాక్సీ డిజైన్, కెమెరా కార్యాచరణ, ఏఐ ఆవిష్కరణలను కలిగి వుంది. ఇది అల్ట్రా-స్మార్ట్‌ఫోన్ యొక్క ప్రీమియం పనితీరు, అనుభవాన్ని అందిస్తుంది. అదే సమయంలో ఫోల్డ్ తెరిచినప్పుడు పెద్ద, మరింత లీనమయ్యే డిస్ప్లేతో నూతన స్థాయి సామర్థ్యం, ఉత్పాదకతను అందిస్తుంది. ఇప్పటివరకు వున్న అత్యంత సన్నని, తేలికైన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 సాంప్రదాయ స్మార్ట్‌ఫోన్ యొక్క రోజువారీ పోర్టబిలిటీ, సహజమైన అనుభూతిని కోరుకునే వారి కోసం రూపొందించబడింది. ఇది పెద్ద, తెరువబడిన డిస్ప్లే యొక్క మెరుగైన శక్తి, వశ్యతతో కలిపి వస్తుంది. దాని అతి సన్నని, తేలికైన డిజైన్, విస్తృత శ్రేణి డిస్ప్లేతో, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 మడత పెట్టినప్పుడు సైతం టైపింగ్, బ్రౌజింగ్ ను సులభతరం చేసి సజావుగా ఆన్-ది-గో అనుభవాన్ని అందిస్తుంది.

## నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే ఘన నివాళి



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు మండలం పోటుమీద గ్రామంలో మాజీ సర్పంచ్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కడవకొల్లు నాగేశ్వరరావు భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగేశ్వరరావు మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాగేశ్వరరావుతో తమకున్న అనుబంధం స్మరించుకున్నారు ఆయన వెంట భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, కూటమి నాయకులు ముద్దినేని చంద్రరావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు ఉన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియామకంపై హర్షం వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సీనియర్ తెలుగుదేశం నాయకులు పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు సోమవారం సాయంత్రం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద భారీ కేకును కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ముఖ్య నేతలలో ఒకరైన అశోక్ గజపతి రాజు విజయనగరం నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి అనేక మార్లు ఎన్నికయ్యారని ముఖ్యంగా, ఆయన రాష్ట్రానికి చేసిన సేవల వల్ల ప్రజల మద్దతు గెలుచుకున్నారని, ప్రజాసేవలో 45 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, ఫైనాన్స్, రెవెన్యూ శాఖల మంత్రిగా, కేంద్ర మంత్రిగా సేవలు అందించిన రంగాలలో పలు కీలక సంస్కరణలు తీసుకొచ్చారని నేతలు కొనియాడారు. గవర్నర్ గా వారి పాలనా కాలం గోవా ప్రజలకు సంక్షేమాన్ని, సమర్థతను, సమతుల్యాన్ని అందించాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, బండే రాఘవ, పర్చూరి దుర్గా ప్రసాద్, దాసినేని శ్రీనివాసరావు, దాసినేని సాంబయ్య, బచ్చు రమణ,కంచర్ల ఆనంద్,రేపల్లె నాగబాబు, బచ్చు హనుమాన్, కటికల బాలాజీ,మెరుగు సోమిరెడ్డి,నాగిడి రాంబాబు,నాగిడి వెంకటేశ్వరరావు,దాసి రమేష్,గాలం శ్రీను,మేడికొండ విజయ్, కమ్మిలి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో “83” ఫిర్యాదులు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎన్.ఉదయారాణి, “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 83 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 51, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 03, కొట్లాటకు సంబంధించినవి 05, వివిధ మోసాలకు సంబంధించినవి 02, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 06, సైబర్ నేరాలకు సంబంధించి 01, దొంగతనాలకు సంబంధించి 04 ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 11, మొత్తం 83 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దృక్పథంతో మీ కోసం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి సమస్యను ఒక ప్రత్యేక కోణంలో నిశితంగా గమనించి సమస్య పరిష్కారానికి కృష్ణా జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది.ప్రజలు ఎదుర్కొనే సమస్యకు పరిష్కారం, చట్ట పరంగా న్యాయం అందించడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, అన్నారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి ప్రజలు మీకోసం కార్యక్రమంలో వారి సమస్యలను గూర్చి ఫిర్యాదు చేయగా, వారి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. మీ సమస్యలు చట్టపరిధిలో నిర్ణీత సమయంలోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి మొత్తం 38 ఫిర్యాదులు అందాయి. ఆ సమస్య ను చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు.

## జాతీయ రహదారి నిర్వహణ లోపాలను సరిదిద్దండి



**పమిడిముక్కల జూలై 14 మేజర్ న్యూస్:** నెలల తరబడి నేషనల్ హైవే పై పలుచోట్ల వీధిలైట్లు వెలగకపోవడం, సర్వీస్ రోడ్ల నిర్వహణ లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థలను సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం మచిలీపట్నంలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రం జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజికి వినతిపత్రం అందించారు. గురజాడ నుండి ఉయ్యూరు సర్వీస్ రోడ్ల మార్జిన్‌ల నిర్వహణ సక్రమంగా లేదని, అలాగే ఏడాదిగా వీధిలైట్లు వెలగక పోవడం పై పిర్యాదు చేశారు. ఉయ్యూరు నుండి పామర్రు వరకు సర్వీస్ రోడ్ల నిర్వహణ ఇబ్బందులు తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారి పామర్రు, ఉయ్యూరు మధ్యలో గోపువానిపాలెం, గురజాడ గ్రామాల దగ్గర ఉన్న ఫ్లైఓవర్ల దగ్గర వీధిలైట్లు గత సంవత్సర కాలంగా వెలగడం లేదని, గురజాడ నుండి ఉయ్యూరు వరకు సర్వీసు రోడ్ల ప్రక్కన ఉన్న మార్జిన్లు నిర్వహణ సరిగా లేనందున, తరచూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ఉయ్యూరు నుండి పామర్రు వరకు సర్వీసు రోడ్ల నిర్వహణ, రోడ్ల మార్జిన్లు మరమ్మత్తులు, వీధి లైట్లు వెలగడానికి చర్యలు తీసుకోవాలని యు.ఎఫ్.ఆర్.టి.ఐ. తరఫున వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, కృష్ణాజిల్లా విభాగం కన్వీనర్ బయ్యవరపు దుర్గాప్రసాద్, ఉయ్యూరు మండల కన్వీనర్ బోల్లా శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపండి

### అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించ వహించకండి....

### జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారులకు వారి సమస్యలను సావధానంగా విని అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రెవిన్యూ పరమైన అంశాలతో పాటు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పిస్తారన్నారు.

**176 ఆర్జీల స్వీకరణ:** రెవెన్యూ శాఖకు సంబంధించి 55, విద్య 27, పోలీస్ 25, ఎంఏయుడి 12, డిఆర్‌డిఏ 10,ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ 4, పౌరసరఫరాలు 4, ఏపిసిపిడిసిఎల్ 4, హెల్త్ 4, పంచాయతీరాజ్ 4, ఇంటర్‌మీడియట్ 3, ఏపిఎస్ఆర్‌టిసి 2, విభిన్నప్రతిభావంతులు 2, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు 2, జిఎస్‌డబ్ల్యుఎస్ 2, సర్వే 2, నేషనల్ హైవేస్ 2, సోషల్ వెల్ఫేర్, ఆర్‌డబ్ల్యుఎస్, కలెక్టరేట్ విద్య, పశుసంవర్ధక, ఉపాధి హామి, హౌసింగ్ మార్కెటింగ్, గనులు, భూగర్భ, అటవీ, వ్యవసాయ, కో–ఆపరేటివ్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు సంబంధించి ఒక్కొక్క ఆర్జీతో కలిపి మొత్తం 176 ఆర్జీలు స్వీకరించడం జరిగింది ఇందులో 81 ఆర్జీలు స్వయంగాను 95 ఆర్జీలు ఆన్‌లైన్ ద్వారా స్వీకరించిన్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల, డివిజన్ స్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

# ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఎటువంటి సమస్య తెలుస్తనివ్వకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం ప్రధాన కార్యాలయంలో, జోనల్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడైతే ఎటువంటి సమస్య తలెత్తనివ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండు చూసుకోవాలని అన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరు ఫిర్యాదు చేశారు వారి దగ్గరికి వెళ్లి సమస్యను అర్థం చేసుకొని ఆ సమస్యకు అర్థవంతమైన పరిష్కారాన్ని చూపించి శాశ్వతంగా సమస్య తలెత్తకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 3, ఇంజనీరింగ్ 6, రెవిన్యూ 4, వైద్య, ఆరోగ్యం 3, పి ఓ యుసిడి 1 మొత్తం కలిపి 17 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానెట్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జున్ రావు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సత్వరమే పరిష్కరించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందుతున్న మీకోసం అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్ పి సత్యనారాయణ, కె ఆర్ ఆర్ సి. ఎస్.డి.సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్ డి ఓ కే స్వాతి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతరాజులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యలను జిల్లా కలెక్టర్ ఓపికగా విన్నారు. దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వేదికనుండి కిందికి దిగి వారి వద్దకే వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 194 అర్జీలు అందాయి. **కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:** పెడనకు చెందిన దివ్యాంగురాలు పడమట పద్మ మీకోసం సమావేశం మందిరం వద్దకు రాగా జిల్లా కలెక్టర్ వేదిక నుండి దిగి ఆమె వద్దకు వచ్చి ఆమె సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆమె కలెక్టర్ తో మాట్లాడుతూ తనకు ఎలాంటి వాహనము లేదని, నిరుపేదనని, బ్యాటరీ స్కూటర్ అందజేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**దివ్యాంగులకు స్కూటీ అందించిన జిల్లా కలెక్టర్ :** గుడివాడకు చెందిన దివ్యాంగులు కొడాలి పోతరాజు జీవనోపాధి నిమిత్తము మూడు చక్రాల మోటార్ వాహనాన్ని మంజూరు చేయాలని గత జూన్ నెల 30వ తేదీన కోరడంతో కలెక్టర్ వెంటనే ముఖ్య ప్రణాళిక అధికారి వద్ద ఉన్న సి ఎస్ ఆర్ నిధులనుంచి 1,15,285 రూపాయలు మంజూరు చేయగా దాంతో టీవీఎస్ జస్ట్ మ్యాటీ రకం మూడు చక్రాల స్కూటీని సోమవారం అందజేశారు. దీంతో లబ్ధిదారుని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అతను కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



**దివ్యాంగులకు న్యాయ సహాయం కల్పించిన కలెక్టర్:** మండల కేంద్రమైన తొట్ల వల్లూరుకు చెందిన దివ్యాంగురాలు అమ్మాజీ చక్రాల కుర్చీలో మీకోసం సమావేశం మందిరం వద్దకు రాగా జిల్లా కలెక్టర్ ఆమె దగ్గరకు వచ్చి ఆమె సమస్య ను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ తన మేనకోడలు శివలక్ష్మి తనను మోసం చేసి 25 సెంట్లు స్థలాన్ని రాయించుకున్నారని తన గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పరి ధిలో ఉచితంగా న్యాయ సహాయం అందిస్తారని అక్కడికి వెళ్లాలని తెలియ జేస్తూ సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కెవి రామకృ ష్ణయ్యను సంప్రదించారు. వారికి ఉచితంగా న్యాయ సహాయం అందించి తగిన న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఈనెల 16వ తేదీన మచి లీపట్నం నియోజకవర్గం పరిధిలో నేషనల్ కళాశాలలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పై రూపొందించిన గోడ పత్రాన్ని ఆవిష్కరించారు. జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, రహదారులు భవనాలు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లు లోకేష్, నటరాజు, డీఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిపిఓ జే అరుణ, డ్వామా పిడి శివప్రసాద్ యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, డి టి డబ్ల్యూ ఓ ఫణి దూర్జటి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, ఉద్యాన అధికారి జే జ్యోతి, వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు, సిబ్బందికి మెగా ఉచిత కంటి పరీక్షా శిబిరం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్ర వైద్యాలయ సౌజన్యంతో మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరంను కళాశాల కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, విజ్ఞాన్ జ్యోతి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ చీఫ్ పాట్రోన్ బొప్పన తారాచంద్, గౌరవ అతిథులుగా పయనీర్ ఆటో వరల్డ్ డైరెక్టర్ చక్రి, మేడసాని రవీంద్ర విచ్చేశారు. ముందుగా అతిథులు, శంకర నేత్ర వైద్యాలయ సిబ్బంది, కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసారు. "సర్వేంద్రియానం నయనం ప్రదానం" అను ఆర్యోక్తిని గుర్తు చేస్తూ సాంకేతికంగా ఎంతటి అభివృద్ధి సాధించినప్పటికీ దృష్టి దోష లేదా లోపాల సమస్యల వలయంలో నేటి సమాజం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి నేత్ర సమస్యలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యార్థులకు, సిబ్బందికి ఉచితంగా వైద్య సదుపాయాన్ని బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్ర వైద్యాలయం సౌజన్యంతో ఈ శిబిరాన్ని జూలై 14, 15, 16 తేదీలలో నిర్వహిస్తున్నట్లు, దానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ పేర్కొన్నారు. బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొప్పన తారాచంద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో వేలమంది అవసరార్థులకు ఉచితంగా నేత్ర వైద్య సేవలు అందించి దృష్టి లోప నివారణా యజ్ఞాన్ని తలపెట్టి, నిరవధికంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉచిత నేత్ర స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం పరుచుకోవాలనీ, అవసరమైన వారికి యంత్రపరికరాల ద్వారా కళ్ళ అద్దాల మార్పిడి, సమస్య తీవ్రతను బట్టి శంకర నేత్ర వైద్యాలయంలో ఇతర పరీక్షలు, ఆపరేషన్లకు అయ్యే రుసుములో డిస్కౌంట్ తదితర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ శిబిరంలో దూర దృష్టి, దగ్గర దృష్టి సమస్యలు, కలర్ బ్లైండ్ నెస్ తదితర సంబంధిత పరీక్షలను యంత్ర పరికరాల ద్వారా నిర్ధారణ చేసి, కంటి వైద్యులు తగిన సలహాలు సూచనలు చేస్తారన్నారు. తండ్రి ఆశయాలు, ఆలోచనలు పుణికి పుచ్చుకుని దేశ వ్యాప్తంగా నేత్ర సంబంధిత పరీక్షలను తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బొప్పన తారాచంద్, శంకర నేత్ర వైద్యాలయం సిబ్బందిని కళాశాల కో సెక్రటరీ వి. రామకృష్ణ, ప్రిన్సిపాల్ కరుణకుమార్ లు దుశ్శాలువా, జ్ఞాపికతో సత్కరించి, గౌరవించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ ప్రియాంక అలుగుడి, డాక్టర్ నలిన్ షా, బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ మేనేజర్ ఎం. రమేష్, శంకర నేత్ర వైద్యాలయం సిబ్బంది కాళీ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, డైరెక్టర్స్ డాక్టర్ పి. సిద్ధయ్య, డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, డాక్టర్ ఎం.కామరాజు, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, గుడ్లవల్లేరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.వి.వి. సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.నవీన్ కుమార్, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థి వాలంటీర్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పేర్ని నానికి ప్రజలే బుద్ధి చెబుతారు



### జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ

**పెడన మేజర్ న్యూస్:** ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్లో వైసిపి మాజీ నాయకులు అలజడి సృష్టించి విధ్వంసం జరిగేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు మాజీ మంత్రి పేర్నినాని చేస్తున్నాడని పోలీసు యంత్రాంగం అంతా గమనిస్తూనే ఉందని అతనిపై చట్టపరమైన చర్యలు తప్పవని జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ హెచ్చరించారు. ఈ మేరకు తోట మూల సెంటర్లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలకులు చేసిన రాద్ధాంతాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇప్పుడిప్పుడే మర్చిపోతుంటే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక సినిమాలో డైలాగును రప్ప రప్ప అనే నినాదాన్ని వైసీపీ గూండాలు మాట్లాడుతూ నియోజకవర్గంలో అలజడలు సృష్టించి రౌడీయిజాన్ని చేస్తున్నారని అన్నారు. పెడన నియోజకవర్గంలోకి వచ్చి ఒక బహిరంగ సభలో అరాచకమైన మాటలు పేర్ని నాని మాట్లాడాడని నియోజవర్గంలో భయానక అలజడులు సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నాడని పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పేర్ని నాని నీ తన తనయుడిని చిత్తుచిత్తుగా ఓడించి ప్రజలు బుద్ధి చెప్పారు అన్నారు. వైసీపీ హయాంలో భారీ లిక్కర్ స్కాం ను అధికారులు బయటకు తీస్తున్నారని ఎటువంటి స్కామ్ లో ఉన్న వైసీపీ నాయకుడు పేరుని నాని స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఊచ వెంకయ్య ర్యాలీ సత్యనారాయణ కునపురెడ్డి రంగయ్య, పుల్లేటి దుర్గారావు,ప్రత్తిపాటి జయకృష్ణ,వరదు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# వైసీపీ పాలన వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్ళింది



**పెడన మేజర్ న్యూస్:** ఐదేళ్లలో వైసిపి పాలన వల్ల రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని హింస రాజకీయాలే ప్రవృత్తిగా వైసీపీ నాయకులు చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పరిధి మడక గ్రామంలో నిర్వహిస్తూ పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింస రాజకీయాల కోసమే వైసిపి నాయకులు ఉన్నారని మొన్న జరిగిన జిల్లా పరిషత్ చైర్మన్ దాడి కావాలని వైసిపి నాయకుడు ఉప్పాల రాము వెనక్కి వచ్చి టిడిపి నాయకులను రెచ్చగొట్టారని అన్నారు. పోలీసులు వారించిన జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు మరల వెనక్కి తిరిగి వచ్చి హింస రాజకీయాలను ఉప్పల రాము ప్రేరేపించాడని పేర్కొన్నారు.రాష్ట్రా అభివృద్ధిని చూసి ఓర్వలేని జగన్ మోహన్ రెడ్డి తన నాయకులతో అనేక రకాల హింస కార్యక్రమాలు చేపడుతున్నాడని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం నడుస్తోంది రాజ్యాంగబద్ధంగా పాలన కూడా నడుస్తున్ననేపథ్యంలో వైసిపి గుండాలు అలజడి సృష్టించి హింసకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోరుకున్న ప్రభుత్వాన్ని ఎలాగైనా నిర్వీర్యం చేయాలనే ఇటువంటి హింస రాజకీయాలు మాజీ మంత్రి పేర్ని నాని కూడా రెచ్చగొడుతున్నాడని ప్రజలు మరలా బుద్ధి చెప్పే సమయం దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అర్జ నగేష్ మండలాధ్యక్షుడు సెలపాటి ప్రసాదు,ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు, గంధం గోపాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## దేవస్థానంల అభివృద్ధికి అడుసుమిల్లి 50వేల విరాళం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 14 :** గుడ్లవల్లేరులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ గోపుర పునర్నిర్మాణానికి అభివృద్ధి పనులకు, గంగానమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి కీ .శే అడుసుమిల్లి రామమోహన రావు( రాము) జ్ఞాపకార్థం వారి కుమారులు అడుసుమిల్లి కృష్ణ (రాయలు), అడుసుమిల్లి శ్రీధర్, అడుసుమిల్లి భరణి కుమార్లచే రు 51,116/-ల విరాళంను కమిటీ పెద్దలు వల్లభనేని వెంకట్రావు, వల్లభనేని వరప్రసాద్, వల్లభనేని వెంకట సుబ్బారావు, పొట్లూరి రవికుమార్, పోలవరపు వెంకట్రావు, చాపరాల సుధాకర్, తదితరులకు అందచేశారు.

## క్యాన్సర్ బాధితునికి ఐవీఎం సురేష్ సహాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న యువకునికి ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ - రోజా దంపతులు రూ.50 వేల సాయమందించారు. మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామానికి చెందిన 15 సంవత్సరాల కొక్కిలిగడ్డ శశాంక్ బాబు హాడ్జికిన్స్ లింఫోమా అనే బ్లడ్ క్యాన్సర్తో బాధపడుతున్నాడు. గత ఏడాదిలో తండ్రి మరణించటంతో తల్లితో కలిసి పాగోలులో అమ్మమ్మ ఇంటివద్ద నివసిస్తున్నాడు. యువకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఐవీఎం సురేష్ స్పందించి తమ సంస్థ ద్వారా రూ.50వేలు సహాయం చేశారు.

## తులసీరత్నం సేవానిరతి చిరస్మరణీయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 80 సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందించి, భవన నిర్మాణం పూర్తయ్యేవరకు సొంత ఇంటిని పీహెచ్సి నిర్వహణకు అందించిన సేవామూర్తి నాదెళ్ల తులసీరత్నం సేవానిరతి చిరస్మరణీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కొనియాడారు. వితరణశీలి, ఆధ్యాత్మికవేత్త తులసీరత్నం ఇటీవల పురిటిగడ్డలో కన్నుమూయగా వారి కుమారుడు విశ్రాంత ఆర్టీవో శివరామకృష్ణను ఎమ్మెల్యే పరామర్శించారు. తులసీరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల కోసం ప్రభుత్వం పీహెచ్సీని మంజూరుచేస్తే ఎంతో విలువైన స్థలాన్ని ప్రజల కోసం అందించి ప్రభుత్వానికి సహకారం అందించిన తులసీరత్నం ధన్యజీవి అన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా విలసిల్లేలా శ్రీకృష్ణసాయి ధ్యానమందిరాన్ని స్థాపించటం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ ఏఎంసీ డైరెక్టర్ నాదెళ్ల వెంకట నరసయ్య, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, పరుచూరి సురేష్, కైతేపల్లి శ్రీనివాసరావు, దేవభక్తుని గోపాలకృష్ణ, నాదెళ్ల పిచ్చియ్య తదితరులున్నారు. టీడీపీ నేతకు పరామర్శ వక్కలగడ్డలో టీడీపీ నేత తాతినేని సాయిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల విజయవాడ ఆసుపత్రిలో చికిత్సపొందటంతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## విజయ్ గణపతి దేవాలయంలో సంకటహర చతుర్థి ప్రత్యేక పూజలు



**పామర్రు జులై 14 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొమరవోలు గాంధీ ఆశ్రమం సెంటర్లో గల వేంచేసియున్న శ్రీ విజయ గణపతి దేవాలయంలో సంకటహర చతుర్థిని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు విద్వాన్ చావలి నాగబాబురావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఉదక, క్షీర, నవరస ఫల రసాలతో అభిషేకాలు, మోదక పూజ, గరికి అర్చన లు భక్తులు, ఆలయ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రవాస భారతీయులు, అయ్యంకి గ్రామవాసులు పామర్తి వెంకట జయ రామకృష్ణ - రజని దంపతుల వితరణతో పాల్గొన్న భక్తులకు అన్న సమారాధాన నిర్వహించారు.



## బీసీ చైతన్య జనగణమన దీర్ఘ కవిత జ్ఞాన బాండాగారాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ నాయకులు గడ్డం రాజు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బహుజన గణమన పూలే సాక్షిగా ఎల్ శ్రీజూలూరి గౌరీ శంకర్ రచించిన బీసీ చైతన్య జనగణమన దీర్ఘ కవిత జ్ఞాన బాండాగారాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ నాయకులు గడ్డం రాజు కుమ్మరి సంఘ నాయకులు కరప యేసు బీసీ సామాజిక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం చేతి వృత్తి దారులైన మేదర, కుమ్మరి, వడ్రంగి, అగ్నికుల క్షత్రియ,రోల్డ్ గోల్డ్, స్వర్ణకార తదితర చేతివృత్తిదారులైన కార్మికులకు శ్రామికులకు బడుగు బలహీన వర్గాలకు జూలూరి గౌరీ శంకర్ రచించిన బీసీ చైతన్య దీర్ఘ కవిత జ్ఞాన బాండాగార పుస్తకాన్ని అందజేశారు.

## జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 16వ తేదీన నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థినీ విద్యార్థులు వారి అర్హతకి అనుగుణంగా ఉపాధి అవకాశాలు పొందాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జాబ్ మేళా ఒక చక్కని ప్లాట్ ఫామ్ అని, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోపు అన్నారు. కానూ రు గ్రామ పంచాయతీ లోని సచివాలయం దగర గ్రామసభ లో ఆయన మాట్లాడుతూ 16- 07- 2025 న మచిలీపట్నం లోని నేషనల్ కాలేజీ లో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తారని,10వ తరగతి నుండి పై చదువులు అనగా బీటెక్, ఎంటెక్ ఐటిఐ,పాలిటెక్నిక్ చదువుకున్న యువతి యువకులు వారి వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు పొందడానికి, ఈ జాబ్ మేళా ఎంతో దోహదం చేస్తుందన్నారు. జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోవాలని గోపు సత్యనారాయణ తెలియజేశారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్ళి మెగా జాబ్ మేళాకు సంబంధించిన కర పత్రాలు పంపిణీ చేసి కార్యక్రమం పట్ల అవగాహన, విస్తృత ప్రచారం కల్పించారు. పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు,పీతా రాము బొమ్మిడి పెద ఏడు కొండలు, బాలిశెట్టి.నాని, గోపు వెంకట రమణ,మోకా పెద వెంకన్న, పాము, గణపాబతుల యేసు రాజు, సేరు నరసింహ విజయ్ కుమార్, బోట్ల రా జేష్, సచివాలయ సిబ్బంది, పంచాయతీలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా లు, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ వర్కర్స్, బుక్ కీపర్స్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పార్టీకి విధేయుడు,ఒక్కప్పటి పార్లమెంట్‌లో నా సహచర ఎంపీ, మాకు అత్యంత ఆత్మీయులు మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజ ప తి రాజు గోవా గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు, తెలిపిన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, నిబద్ధత, రాజనీతులకు నిలువుటద్దం అశోక్ గజపతిరాజు. ఆయనకి దక్కిన ఈ గౌరవం తెలుగువారికి దక్కిన గౌరవంగా భవిస్తూ వారికీ మా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా చిన్నచిన్న కేసులు పరిష్కారం చేసుకోవాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మధ్యవర్తిత్వం ద్వారా చిన్న కేసులు పరిష్కారం చేసుకోవాలని అవనిగడ్డ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, సబ్ డివిజన్ జడ్జి జస్టిస్ కే.అరుణ సూచించారు. సోమవారం స్థానిక కోర్టులో మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కోర్టులలో ఎంతో కాలంగా పెరుగుతున్న కేసులను సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు మధ్యవర్తిత్వంతో చిన్నచిన్న కేసులను పరిష్కరించుకోవాలి అన్నారు. అవగాహన కలిగించిన వారిలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వీ.స్వర్ణలత, ఏజీపీ ఈశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనకా రఘురామ ప్రసాద్, మధ్యవర్తిత్వ కమిటీ సభ్యులు కొండవీటి ఈశ్వరరావు, తోట వీరబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై ప్రత్యేక దృష్టి సారించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.సోమవారం రాత్రి నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై జిల్లాలోని ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు రిసోర్స్ పర్సన్‌లతో సమావేశం నిర్వహించి క్లస్టర్ల వారీగా సుదీర్ఘంగా లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 వ తరగతిలో 141 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడం సరికాదన్నారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు పైగా ఉండాల్సినప్పటికీ కేవలం 30 నుంచి 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు.ఒకటవ తరగతి నుండి రెండో తరగతికి విద్యార్థులు మారుతున్నప్పుడు కింది తరగతిలో ఉన్నంత మంది విద్యార్థులు పై తరగతులకు ఎందుకు రాలేదు కారణాలు విశ్లేషించాలని సూచించారు.ఇది చాలా తీవ్రమైన విషయంగా పరిగణించాలన్నారు. జూన్ మాసం అయిపోయిందిలే ఇక ప్రవేశాలు ఇంతటితో వదిలివేస్తారని అనుకుంటున్నారేమో అలా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఇకనైనా అందరూ కలిసికట్టుగా నూటికి నూరు శాతం కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల నమోదు లేకుంటే ఆ పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గమనించాలన్నారు.మంగళవారం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి విద్యార్థుల నమోదు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆ ప్రాంతాల్లోని అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలా ఎవరు వ్యవహరించడం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి పీవీజే రామారావు, ఎంఈఓలు, పలువురు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు విడుదల చేసి రైతును ఆదుకోవాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం మచిలీపట్నం నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త పేర్ని కృష్ణ మూర్తి మాట్లాడుతూ రైతు సాగునీరు విడుదల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల రామరాజు ఛానల్ నుండి మచిలీపట్నం నార్త్ మండలములో కానూరు తాళ్లపాలెం గోకవరం సిరివెళ్లపాలెం పోతిరెడ్డి పాలెం పొట్లపాలెం బుద్దాల పాలెం బుర్రపోతిపాలెం గ్రామ పంచాయతీలకు రామరాజు కాలువ ద్వారా సుమారు 16 వేల ఎకరాలు వ్యవసాయ భూములకు, గుడ్లవల్లేరు ఛానల్ నుండి బంటుమిల్లి కాల్వ ద్వారా పెదపట్నం గ్రామమునకు సంబంధించి సుమారు 900 ఎకరాలు వ్యవసాయ ఆయకట్టుకు సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఒక్కొక్క రైతు ఎకరానికి 10 వేలు రూపాయలు చొప్పున ఇప్పటికే పెట్టుబడి పెట్టి ఉన్నారని సాగునీరు అందించలేకపోతే రైతు నష్టపోతారని కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులతో ఒంతుల వారి విధానం ద్వారా సాగునీరు అందించి నష్టపోయిన రైతుకు రైతు భీమా పథకం ద్వారా సబ్సిడీ, ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు రైతుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం కాకుండా గడిచిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున రైతుకు ఆర్థిక సాయం కూటమి ప్రభుత్వం అందజేయాలని సాగునీటి కాలువ పూడిక తీత పనులు విషయాల్లో రైతుల మీద ఆర్థిక భారం పెట్టకుండా ప్రభుత్వమే భరించి కాలవ పూడికతీత పనులు చేపట్టి రైతుకు సాగునీరు అందించాలని గౌరవ కలెక్టర్‌కి రైతు పక్షాన అర్జీ రూపంలో నివేదిక అందజేశారు.

ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ రైతు అధ్యక్షులు తిరుమాని శ్రీనివాసరావు మచిలీపట్నం నార్త్ మండల రైతు అధ్యక్షులు గడిదేసి రాజు మండల సౌత్ అధ్యక్షులు సారధి గ్రామ సర్పంచులు వివిధ హోదాల్లో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పెరిగిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును

# ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి




**కంచికచర్ల జూలై 14 మేజర్ న్యూస్:** పెరిగిన విద్యుత్ ధరలు తగ్గించాలంటూ ఎన్టీఆర్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ, నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కంచికచర్ల సబ్ స్టేషన్‌లో సోమవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మందా వజ్రయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీటర్ జోసెఫ్ మాట్లా డుతూ గత ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరిట విద్యుత్ ధరలను పెంచడం సామాన్య ప్రజలకు భారంగా మారిందని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి ఇదే సమస్యపై ఆరోపించి, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని ఎన్నికలలో హామీ చేరన్నారు.అది నమ్మిన ప్రజలు అధికారం కట్టబెడితే నేడు అధికారం చేపట్టిన తర్వాత టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీను అటకెక్కించారని అంతేగాక ట్రూ అప్ చార్జీలే పెను భారంగా మారిన నేడు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు.ట్రూఆఫ్ చార్జీలే కాకుండా ఎఫ్.పి.పి.సి.ఎ పేరిట పాత బకాయిలను కరెంట్ బిల్లులో జోడించి అదనంగా వసూలు చేపడుతున్నారని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి దృష్టి సారించి వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.గతంలో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వం ఆదానీ వ్యవస్థకు సంబంధించిన స్మార్ట్ మీటర్ల కొనుగోలుపై రచ్చ చేసి స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే వాటిని విసిరి కొట్టమని చెప్పిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే వ్యవస్థతో కలిసి స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే ఈ ప్రక్రియను నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రెండు అంశాలపై రాష్ట్రస్థాయి నాయకులకు అధికారులకు విచారణ జరిపి విద్యుత్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ధరలు తగ్గేంతవరకు మా యొక్క పోరాటం కొనసాగుతుందని అన్నారు అనంతరం ఎలక్ట్రికల్ ఇంజనీర్ అధికారికి విద్యుత్ ధరలపై త్వరగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, అబ్దుల్ అన్సారి, కంచికచర్ల వీరులపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొఠరు రవిబాబు, తోట గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సూదుల పూర్ణ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలసిట్టి సత్యనారాయణ, జులేహ జాన్ ముకెల్, పృథ్వి, బ్రహ్మం శివ రామకృష్ణ యశ్వంత్, నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నందిగామ డివిజన్‌లో పశుగ్రాస వారోత్సవాలు

**నందిగామ, జూలై 14, మేజర్ న్యూస్ :** పాడి పరిశ్రమ విజయవంతం కావాలంటే పశుగ్రాసాలు ఉండాలి. పాడి పరిశ్రమలో పశువు పోషణ 75% ఖర్చులు ఉంటాయి. ఈ ఖర్చులను తగ్గించుకోవాలంటే తప్పనిసరిగా పశు గ్రాసాలను పెండాలి.పశువులకు 70% ఏకవార్షిక కాయ జాతి పశు గ్రాసాలైన మొక్కజొన్న, జొన్న లాంటివి 30% పప్పుజాతికి చెందినటువంటి అలసంద, పిల్లి పెసర, మొదలైన వాటిని పశువులకు మేతగా ఇవ్వాలి. పశు గ్రాసాలను పెంచుకొనుటకు ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా 0.5 ఎకరాకు 33 వేల రూపాయల సబ్సిడీని పొందటానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అదే విధంగా 75% సబ్సిడీతో జొన్న విత్తనాలను సరఫరా చేయుచున్నారు. తొలకరి ముందు పొడి దుక్కులలో నవ ధాన్యాలు లాంటి విత్తనాలను నాటుకున్నట్లయితే భూములు సారవంతం అయి పశుగ్రాసాలుగా కూడా ఉపయోగపడతాయి. రైతులు మునగ లాంటి చెట్టు జాతి, అవిశ, సుబాబుల్, మనగ పశుగ్రాసాలు కూడా పెంచుకొని పశుగ్రాస అభివృద్ధికి తోడ్పడవలెను. అదేవిధంగా కంది లాంటి దీర్ఘకాలిక పంటలలో జనుము లాంటి తక్కువ పంట కాలం కలిగిన పంటలను అంతర్ పంటలుగా వేసుకోవడం ద్వారా,, రైతులు పశుగ్రాసాభివృద్ధికి తోడ్పడవచ్చు. పత్తి సోయా, జొన్న అలసంద లాంటి పంటలను మిశ్రమ పంటలు వేసుకొని అవకాశం ఉంది. అదేవిధంగా పశుగ్రాసాలు ఎక్కువగా ఉత్పత్తి అయినప్పుడు వాటిని సైలెజ్ ఎండుగడ్డిగా, హెచ్ ఏ వై గా చేసుకొని తదుపరి అవసరాలకు వినియోగించుకోవచ్చని నందిగామ ఉప సంచాలకులు డాక్టర్ మోజెస్ వెస్లీ తెలియజేశారు.8 అదేవి దంగా పశుగ్రాసాలను ముక్కలుగా చాప్ చేసి పశుగ్రాస వృధాను అరికట్టాలి. ఈ విధమైన కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా రైతులకు నందిగామ ఉప సంచాలకులు డాక్టర్ మోసెస్ వెస్లీ తెలియజేశారు. అదే




విధంగా ఈనెల 7 నుంచి 14వ తారీకు వరకు నందిగామ డివిజన్ లో వివిధ హాస్పిటల్స్‌లో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు.ఈ వారోత్సవాలలో రైతులు విరివిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవడం జరిగినదని ఆ విదంగా ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమం చేపడుతూ రైతులకు పశుగ్రాసాల అవగాహన కల్పిస్తూ పశువులకు ఎల్లప్పుడు పశుగ్రాస కొరత లేకుండా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవాలని రైతులకు తెలియజేసినారు.ఈ సందర్భంగా డా. బి. వెంకట్ రావు, సహాయ సంచాలకులు, ప్రాంతీయ పశు వైద్యశాల నందిగామ వారు మాట్లాడుతూ, ఏకవార్షిక పశుగ్రాసాలైనా జొన్న, మొక్కజొన్న, పిల్లి పెసర, అలసంద బహువార్షికాలు అయిన గ్రాసాలు పెంచుకొనవలసిందిగా, గొర్రెలకు మేకలకు ఉపయోగపడే స్టైలోహేమటా, హడ్జిలూసర్న్ మొదలగు గ్రాసాలు పించి లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి బి వెంకటరావు, డాక్టర్ శంకర్ నాయక్ నవాబుపేట, నందిగామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసీ డైరెక్టర్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏఎంసీ డైరెక్టరుగా నియమితులు అయిన కోడూరు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు జరుగు ఆదినారాయణ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.. సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుద్ధప్రసాద్ ను, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ను కలిసిన ఆదినారాయణ తనను ఏఎంసీ డైరెక్టర్ పదవికి సిఫార్సు చేసిన ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం బుద్ద ప్రసాద్ ఆదినారాయణ కు శాలువా కప్పి అభినందించారు.కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దామోదర్, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, టీసీ రేపల్లె రవీంద్ర, లింగారెడ్డిపాలెం ఉప సర్పంచ్ బషీర్ మొహిద్దీన్, లింగారెడ్డిపాలెం గ్రామ కన్వీనర్ దాసరి వెంకట కృష్ణారావు, పార్టీ నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, పూతబోయిన కరుణకుమార్, సిద్దినేని అశోక్ నాయుడు, అప్పికట్ల వినోద్, కోట సుబ్బారావు, అబ్దుల్ లతీఫ్, జరుగు లక్ష్మణ, జరుగు సాంబశివరావు, అప్పికట్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మాదివాడ మల్లి కి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పేర్ని




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేగనూరు గ్రామానికి చెందిన మాదివాడ మల్లి (పూసల మల్లి) మచిలీపట్నంలో నివాసం ఉంటూ ఆదివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పేర్ని నాని, సింహాద్రి రమేష్ బాబులు సోమవారం ఉదయం వేకనూరు లో మాదివాడ మల్లి, భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. మల్లి మృతి పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తంచేశారు. మల్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని వారి కుమారులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్సీపీ వారికిరప్పా..రప్పా అనే దమ్ముందా

**కంచికచర్ల జూలై 14 మేజర్ న్యూస్:** 2024 ఎన్నికలలో రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా లేక నందిగామలో తన సోదరుడు మొండితోక జగన్ మోహన్ రావు ఓడిపోయిన తన శాసన మండలి పదవికి రాజీనామా చేస్తానని బహిరంగంగా ప్రకటించిన మొండితోక అరుణ్ కుమార్ కు మాట్లాడే నైతిక అర్హత లేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) తీవ్రంగా ఖండించారు. కంచికచర్ల పట్టణ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో కోగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామలో మొండితోక జగన్మోహన్రావు ఓడిపోయినప్పటికీ శాసనమండలి పదవికి రాజీనామా చేయకుండా పారిపోయిన మొండితోక అరుణ్ కుమార్ కు రాజకీయాలలో కొనసాగే అర్హత లేదని అన్నారు. ఇటువంటి వ్యక్తి నందిగామ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికలలో రప్పా..రప్పా అనే దమ్ము ఎక్కడుందని బాబు ఎద్దేవా చేశారు.వైయస్సార్సీపి నాయకులారా నందిగామ ప్రజలు మిమ్మల్ని రఫ్ ఆడకుండా చూసుకోండి. కూటమి ప్రభు త్వం నైతిక విలువలతో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం పనిచేస్తుందని అది చూచి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవాకులు చవాకులు పేలుతు న్నారన్నారు. ఎవరినైనా విమర్శించే ముందు తమ పరిస్థితి ఏమిటి అనేది అర్థం చేసుకోవాలని అలానే నందిగామలో మొండితోక బ్రదర్స్ కౌరవ రాజ్యం నశించిపోయిందన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిద న్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు గుత్త రత్నం, గుర్రం రామకృష్ణ, నందిగామ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జీ లక్ష్మణ రావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయితీవార్డు మెంబర్ గుత్తఓంకార్, గూడవల్లి గణేష్,వేమ కిషోర్, బుడ్డి సూర్య ప్రకాష్,శేషం కనరత్నం మాదాసు సురేష్, శంకర్ బర్రె, వాసు బర్రె, కల తోటి అజయ్, కామా జయరాజు, వాసు, దేవానందం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్మాస్టర్ మన్నే సత్యవతికు ఘన నివాళులు



**నందిగామ, జూలై 14, మేజర్ న్యూస్:** ప్రముఖ న్యాయవాది,వైసిపి నాయకులు కన్నబాబు వదిన మన్నే సత్యవతి రిటైర్డ్ హెడ్మాస్టర్ అనారోగ్యంతో మృతి చెందారు.మన్నే సత్యవతి భౌతిక కాయనికి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు నివాళులు అర్పించారు. నందిగామ పట్టణం లోని అయ్యదేవర అపార్ట్మెంట్ లో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకుల తో కలసి ఆమె భౌతిక కాయన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మహమ్మద్ మస్తాన్, యరగొర్ల రామారావు, వడ్డెల్లి శ్రీను, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం



**మొవ్వ (జూలై 14) మేజర్ న్యూస్ :** మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.సత్యనారాయణ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటన మేరకు ఇంగ్లీష్-2, హిందీ- 1, ఒకేషనల్ కామర్స్-1 పోస్టు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆయా సబ్జెక్టులో 50% ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈనెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కళాశాలలో తమ దరఖాస్తులను అందించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 17వ తేదీ ఉదయం కళాశాలలో నేరుగా ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు.

## యోగ గురూజీ గాడిపర్తి సీతారామారావుకు వసంత నాగేశ్వరరావు సన్మానం



**నందిగామ, జూలై 14, మేజర్ న్యూస్:** మండలం లోని ఐతవరం గ్రామం లో యూనివర్సల్ యోగా సెంటర్ యోగ గురూజీ గాడిపర్తి సీతారామారావు వారిని శాలువా తో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంశాఖ మాత్యులు వసంత నాగేశ్వరరావు సన్మానించారు. ఈ సందర్భంగా యోగా గురించి పలు విషయాలపై చర్చించారు. ముందు ముందు యోగా లో ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## పురపాలక సంఘం ఇంజనీరింగ్ వర్కర్లు బిక్షాటన



**నందిగామ, జూలై 14, మేజర్ న్యూస్:** పురపాలక సంఘం ఇంజనీరింగ్ వర్కర్లు సోమవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయం ఎదుట బిక్షాటన ప్రారంభించారు. పురవీధుల్లో తిరుగుతూ బిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపీనాయక్ ఇంజినీరింగ్ వర్కర్ల నాయకులు, ఇంజనీరింగ్ వర్కర్లు పాల్గొన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం రూ. 36 వేల జీతం చెల్లించాలని, కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ ను 62 సంవత్సరాలకు పెంచాలని, ఇంజినీరింగ్ వర్కర్లు ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరిమి రవి, శ్రావణ్ కూమార్, దారేల్లి ఆశోక్, దాసు, బ్రహ్మం, కార్మికులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ వీరబాబును సత్కరించిన చిరంజీవి యువత



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపికైన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త రాజనాల వీరబాబును చిరంజీవి యువత శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సోమ వారం ఆయన కార్యాలయంలో కలిసిన చిరంజీవి యువత జనసేన పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా ఉన్న రాజనాల వీరబాబు అవనిగడ్డ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా సూచించిన శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత, సిద్దినేని అశోక్ నాయుడు, అప్పికట్ల తారక మస్తాన్ పివిపి, బండ్రెడ్డి హరి కోట రాంబాబు బొప్పన పృథ్వీ కోసూరి అన్వేష్ బాబు తోట మురళీకృష్ణ కమతం నరేష్, చిరంజీవి యువత అభిమానులు పాల్గొన్నారు.

# కంకిపాడు సొసైటీ చైర్మన్‌గా సుంకర శివ ప్రమాణ స్వీకారం





**విజయవాడ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కంకిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్ సొసైటీ) చైర్మన్‌గా సుంకర శివ సోమవారం కూటమి నాయకుల సమక్షంలో ప్రమాణ స్వీకార చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ పాల్గొని సొసైటీ చైర్మన్ సుంకర శివ, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూ కష్టపడిన ప్రతిఒక్కరకి పదవులు దక్కుతాయని, ఎవరు నిరాశకు గురికావాల్సిన పనిలేదని భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని తెలియజేశారు. కంకిపాడు కే డిసిసి బ్యాంక్ వద్ద చైర్మన్ గా సుంకర శివ ప్రమాణ స్వీకారం మహోత్సవ వేడుకలలో శాసనసభ్యులు బోడే ప్రసాద్ తోపాటు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొనడం జరిగింది.

### కూటమి ప్రభుత్వం రైతు కష్టం తెలిసిన ప్రభుత్వం : మండలి రాజేష్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం. అన్నదాత కష్టం తెలిసిన ప్రభుత్వం. ఆరుగాలం అన్నదాత పడే కష్టాన్ని గుర్తించి వారికి అండగా నిలిచే ప్రభుత్వం. కూటమి ప్రభుత్వ ప్రతినిధులుగా సహకార సంఘాలకు ఎన్నికైన మీరంతా రైతులకి నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలబడాల. మన ప్రభుత్వ సాయం రైతుకి నేరుగా అందేందుకు మీరు తోడ్పాటు నందంచాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుటూ ప్రతి అడుగు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముప్పా రాజా, ఎంపీపీ రాజ్యలక్ష్మి, దేవినేని రాజా, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, సర్పంచ్ బాకి రమణ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చైర్మన్ బోయిన రోహిణీ కుమారి, కంకిపాడు జనసేన గ్రామ అధ్యక్షులు బోయిన నాగరాజు, జనసేన నాయకులు నరహరిశెట్టి పవన్, లేళ్ల అయ్యప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుడివాడ సామ్రాజ్యం, కంకిపాడు జనసేన మండల ఉపాధ్యక్షులు ధరం రమేష్, మేక స్వాతి, పచ్చిపాల శేఖర్, హన్ను, సురేష్, ఫైర్ గన్ శ్రీను ఫ్రెండ్ సర్కిల్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదవర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



### గుడ్లవల్లేరు 190 బూత్‌లో సుపరిపాలనలో తొలి అడుగు

**గుడ్లవల్లేరు జూలై 14 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరులోని ఇందిరా కాలనీ, ఎస్టీ కాలనీ 190 బూత్‌లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంను గుడ్లవల్లేరు తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. గ్రామ టిడిపి అధ్యక్షులు వల్లభనేని రంగబాబు నేతృత్వంలో ఇంటింటికీ వెళ్ళి గత సంవత్సర కాల కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందచేసారు. అదేవిధంగా వ్యక్తిగత, గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు జంగం మోహనరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని రంగబాబులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు కలిగేలా సుపరిపాలన చేస్తుందన్నారు. అలాగే అన్న రామన్న ఆశయమే లక్ష్యంగా పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే టీడీపీ కూటమి ప్రభుత్వ ధ్యేయమని చెబుతూ మంచి ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వానికి మనమంతా అండగా నిలుద్దామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి యువ ఎస్సీ నాయకుడు దాసరి మల్లి, బూత్ ప్రతినిధులు బండి సతీష్, సాయి, బద్దే కోటేశ్వరరావు, ఇందిరా కాలనీ, ఎస్టీ కాలనీ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.




### ఐరన్ గ్లాస్ డోర్ బీరువా బహుకరణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఠాగూర్ గ్రంథాలయమునకు ఆర్ అండ్ బి లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేయుచున్న ముక్కొల్లు హరిబాబు – శశిరేఖ ఆర్ అండ్ బిలో డిప్యూటీ ఇంజనీర్‌గా పని చేయుచున్న దంపతులు 20వేల రూపాయల విలువచేసే గ్లాస్ డోర్ ఐరన్ బీరువా బహుకరించారు. శశిరేఖ వారి ఇంటిలోనే చిన్న లైబ్రరీ లాగా పెట్టాలని కోరిక కలదు. ఇంటిలో పెట్టిన పదిమందికి ఉపయోగపడదు కాబట్టి పబ్లిక్ లైబ్రరీకి ఇస్తే విద్యార్థులకు ఉపయోగపడుతుంది అన్న ఉద్దేశంతో వారి ఇంటిలో ఉన్న పుస్తకాలు, అవి పెట్టుకుంటానికి ఒక బీరువా గ్రంథాలయానికి బహుకరించారు. గ్రంథాలయాధికారి కే రమాదేవి ఆ దంపతుల ఇరువురిని దుస్సాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

# నిరంతరం పర్యవేక్షిస్తుండాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్డు, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్, డెంటల్ కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ రోడ్, భగత్ సింగ్ రోడ్, సివిఆర్ ఫ్లైఓవర్, బిఆర్టిఎస్ రోడ్, నూజివీడు రోడ్, గణపతి రావు రోడ్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, పంజా సెంటర్, గులాబీ తోట అన్న కాంటీన్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పెద్ద నిర్వహణలో ఎటువంటి సమస్యలు తెరత్తకుండా చూసుకోవాలని అన్నారు. సైడ్ డ్రైనలలో వ్యర్థాలు పేరుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అనధికార ఫ్లెక్సీలు తొలగించాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపైన ఉంచకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. గులాబీ తోట అన్న క్యాంటీన్ పరిశీలించి, ఎటువంటి లోటుబాట్లు లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. పిన్నమనేని పాలిక్ లేని గ్రూప్లో జరుగుతున్న డ్రైన్ పనులను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వర్షపునీరు రోడ్డుపైన నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.





### ఘనంగా దోవా జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు దోవా గోవర్ధన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం స్థానిక మాల మహానాడు కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకలలో తొలుత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు దీవి సారంగపాణి అయ్యంగార్, ఐజేయు నాయకులు కాలారి రవి, వేకనూరు మాజీ సర్పంచ్ హరిబాబు, పాత ఎడ్లంక పాలెపు వెంకటేశ్వరరావు నియోజకవర్గంలోని అంబేద్కర్ వాదులు, గోవర్ధన్ అభిమానులు, పాత్రికేయులు పాల్గొని గోవర్ధన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అవనిగడ్డ ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించారు.

### శ్రీకొండలమ్మకు దేవస్థానం దుకాణదారుల సారె



**గుడ్లవల్లేరు జూలై 14 మేజర్ న్యూస్:** మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుచున్న ఆషాడ మాస మహోత్సవములలో భాగంగా ఈ రోజున వేమవరం దేవాలయానికి చుట్టుపక్కల ఉన్న దుకాణదారుల సువాసినులు శ్రీ కొండలమ్మ అమ్మవారికు ఆషాడ మాస సారె మేళ తాళములతో, పసుపు బిందెలతో సారే సమర్పించినారు. ఈ కార్యక్రమములలో దేవస్థాన అర్చక స్వాములు, సిబ్బంది దేవస్థానం సాంప్రదాయములో స్వాగతం పలికినారు. సారే సమర్పణ అనంతరం అమ్మవారికి విశేషమైన పూజలు చేయించినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

### ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గన్నవరం, జూలై 14, మేజర్ న్యూస్ :** స్థానిక హనుమాన్ జంక్షన్ ఐసిఎం జూబ్లీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1993-1994 పూర్వం 10వ తరగతి విద్యార్థులు 31 సం.ల తర్వాత కలుసుకున్నారు. వారంతా ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను తగిన రీతిలో సన్మానించి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కొల్లి హరికృష్ణ, మేడేపూడి వెంకటేశ్వరరావు, సునీల్, సతీష్, ఉమా రఘురాం, కిరణ్, మోహన్, భద్ర చారి సుధాకర్ రామిరెడ్డి, వరలక్ష్మి, విజయ, ఝాన్సీ అనసూర్య, శ్రీదేవి, పుష్పలీల, సుమతి, శాలెం అనేక మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై ఎంతో ఉల్లాసంగా గడిపి ఆనాటి మధుర అనుభవాలను గుర్తు చేసుకుని సంతోషించారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999